డా॥ యండమూరి వీరేంద్రనాథ్




# ప్రేమ ఒక కళ

డా॥ యండమూరి వీరేంద్రనాథ్

# ప్రేమ ఒక కళ

బొమ్మలు : డా. జయదేవ్

నవసాహితి బుక్‌హౌస్
ఏలూరు రోడ్ • విజయవాడ-520 002.

**PREMA OKA KALA**
(Serially published in Sakshi and Navya weeklies)

*By :*
**YANDAMOORI VEERENDRANATH**
36, U.B.I. Colony,
Road No. 3, Banjara Hills,
**HYDERABAD - 500 034.**
**Ph : 924 650 2662**
yandamoori@hotmail.com
w.w.w.yandamoori.com

**SARASWATHI VIDYA PEETAM,**
Kakinada - Samalkot Road,
MADHAVAPATNAM,
E.G. Dist. (A.P.)

*First Edition* : **November, 2015**

*Publishers :*
**NAVASAHITHI BOOK HOUSE**
Eluru Road, Near Ramamandiram,
Vijayawada - 520 002.
Ph : 0866 - 2432 885
navasahithiravi@gmail.com

ISBN : 978-81-925979-9-7-80

*Artist :*
**Dr. Jayadev**

*Printers :*
**Nagendra Enterprises**
Vijayawada-3, Ph : 2575115.

*Articles Published in Sakshi, Swathi and Navya*

*Price :*
**₹ 150/-**

www.irisflorets.com







| Age 2+ | | | |
|---|---|---|---|
| | iris TOTS | iris JUNIOR | iris ACTIVITY CLUB |
| | iris NURSERY | iris SENIOR | iris DAY CARE |

A REVOLUTIONARY PRE-SCHOOL CHAIN.
ALL SET TO SPREAD EXCELLENCE ACROSS INDIA.



*Iro - a child's best buddy*

**iris florets**™
the happy play school

Corporate Office: **Iris Educare Limited,**
25B, MLA Colony, Rd. # 12, Banjara Hills, Hyderabad, Telangana, India - 500 034.
Call: 040 2355 1225 / 26, 9346 620 004, 934 749 7766; Email: connect@iriseducare.com
www.iriseducare.com

FRANCHISE ENQUIRIES SOLICITED | TOLL FREE ☎ 1800 1030 630

# అంకితం

ఈ పుస్తకానికి మిత్రుడు రాళ్ళబండి కవితాప్రసాద్ ముందుమాట వ్రాయవలసి ఉన్నది. “వ్రాతప్రతిలో ఇంకా చిన్న చిన్న మార్పులు ఉన్నాయి మాస్టారూ. అంతా పూర్తి చేసి ఒకేసారి ఇస్తాను” అంటూ వాయిదా వేస్తూ వచ్చాను. అంతలోనే అనుకోకుండా వెళ్ళిపోయాడు. ఆ లోటు ఈ పుస్తకానికీ, అతడు లేని లోటు నాకూ ఎన్నటికీ తీరదు. అశ్రుపూరిత నయనాలతో అతడికి –

యండమూరి

# విషయసూచిక


## ప్రేమగా ఒక ముందు మాట

లౌక్యం

వివాహాలూ–విడిపోవటాలు

ప్రేమ ఒక గొప్ప బాధ్యత

## స్నేహం

స్నేహం - ఆంత్రొపాలజి

స్నేహం జాగ్రఫీ

ఫస్ట్ ఇంప్రెషన్

ఇంప్రెషన్ మేనేజ్‌మెంట్

మధురం మంచి సంభాషణం

స్నేహం స్వార్థమా?

ఖరీదైన స్నేహాలు

స్నేహంలో/ స్నేహితుల్లో రకాలు

ఎవరు మంచి స్నేహితుడు?

తగ్గిపోతున్న ప్రాణ స్నేహాలు

ఎంత మంది స్నేహితులుండాలి?

మీలోనే ఒక స్నేహితుడు

మీరు మంచి స్నేహితులా?

మంచి స్నేహితుడి పది లక్షణాలు

స్నేహితులు ఎందుకు విడిపోతారు?

ఎటువంటి స్నేహితుల్ని వదిలిపెట్టాలి?

గుడ్‌బై చెప్పే స్నేహితులు

ఆప్త వాక్యం

ఫైనల్‌గా ఒక మాట

## ఆప్యాయత

నీరవ నిర్లిప్తులు

ప్రేమని ప్రదర్శించాలా?

ప్రేమ ప్రకటన

ప్రేమ ప్రకటన పిల్లల /పెద్దల బాధ్యత

ఆప్యాయత–జ్ఞానం

బెస్ట్ కమ్యూనికేషన్

ఆప్యాయత చిరుజల్లు - విరిసే హరివిల్లు

## ప్రేమ

ప్రేమంటే?

ఆకర్షణ

ప్రేమ - మనస్తత్వశాస్త్రం

ప్రేమ - ఆనందం

ప్రేమ గుడ్డిదా?

ఇన్‌ఫాచ్యుయేషన్

పప్పీ లవ్

నాణేనికి రెండో వైపు

ప్రేమో భిన్న రుచి

ప్రేమ - పని

స్నేహం లోంచి ఆకర్షణలోకి

ఆకర్షణ లోంచి ప్రేమలోకి

ప్రేమ లోంచి పెళ్ళికి

తూపు తొలి చూపు

తొలి స్పర్శ

డేటింగ్

ప్రేమ - ఈర్ష్య - నమ్మకం

ప్రేమ వివాహాలు - పెద్దలు కుదిర్చిన సంబంధాలు

జాతకాలు కుదరని ప్రేమలు

## మోహం

మోహం – వ్యామోహం
ఈనాటి బంధమీనాటిదే
బంధ విముక్తి

## దాంపత్యం

దృక్పథం
హేతువు – మూఢ నమ్మకం
అపార్థం
ప్రైవేట్ సర్కిల్స్
దాంపత్యంలో నిరాసక్తత
కుటుంబసభ్యులతో గొడవలు
సర్దుబాటు
మార్జాల దాంపత్యం
విభేదాలు
రాజీ మార్గం
సెకండ్ సెటప్
వివాహేతర సంబంధాలు
సహజీవనం – లివ్ ఇన్ రిలేషన్
బంధరహితం / కేవలం అవసరం
భవిష్యత్తు బోర్డు: "మాకు ప్రేమ కావాలి"

## రొమాన్స్

పూబోణి వర్ణన
విరహ వర్ణన
వేయబోవని తలుపు
శృంగారం
శృంగార అనాసక్తి
వాత్స్యాయన
శృంగారానికి ఆరు మెట్లు
పోస్ట్–క్లైమాక్స్

## అనుబంధం

అన్‌కండిషనల్ అనుబంధం
మనిషికీ మనిషికీ మధ్య
మానసిక అనారోగ్యం

## ఉపసంహారం:

తోడూ – నీడ
తండ్రీ కొడుకుల అనుబంధం
(ఒక యథార్థ గాథ)

ప్రేమంటే -

తన ఇన్‌డిపెండెన్స్

కోల్పోకుండా

ప్రేమించిన వ్యక్తిపై

డిపెండ్ అవటం.

# ప్రేమగా ఒక ముందుమాట



ముందే చెపుతున్నాను స్మీ. ప్రేమ అనగానే ఇదేదో హృదయాన్ని గిలిగింతలు పెట్టే ప్రేమ అనుకుని చదవటం ప్రారంభించి నట్టయితే, ప్రేమ బురదలో బోదకాలు వేసినంత ఆశాభంగం చెందుతారు.

ఈ పుస్తకం 'స్నేహం-ఆప్యాయత-ప్రేమ-మోహం-దాంపత్యం-రొమాన్స్-అనుబంధం' అని ఏడు అధ్యాయాలుగా సాగుతుంది. తన చుట్టూ ఉన్న ప్రపంచంతో మనిషి తాలూకు అనుబంధం పెరిగేది ఈ పరిణామక్రమంలోనే కాబట్టి, పుస్తకం కూడా ఈ ఎవల్యూషన్లో ఉంటేనే బాగుంటుందని భావించటం జరిగింది.

అమ్మ నుంచి ప్రేమతో తొలిముద్దు, నాన్నతో పొరపాటుల దిద్దుబాటు, స్నేహితుల్లోని నచ్చిన గుణాల్ని ప్రేమించటం, వారి మైనస్-పాయింట్స్ మనస్ఫూర్తిగా ఒప్పుకోవటం... ఆ విధంగా మనిషి తన ప్రేమ పరిధిని పెంచుకుంటాడు. (అయితే కొన్నిసార్లు నమ్మిన సిద్ధాంతం కోసం విభేదించటానికి వెనుకాడడు కూడా. కానీ విభేదం వేరు, శత్రుత్వం వేరు).

**విభేదాలు లేని చోట ప్రేమ పెరుగుతుంది. చిన్నపిల్లల్ని అందరూ ప్రేమిస్తారు. ఎందుకు? 'ముద్దొస్తారు కాబట్టి' అంటారు. <u>కాదు.</u> వారు మనం చెప్పినట్టూ వింటారు. వాదించరు. అడిగింది 'ఇవ్వము' అంటే కొంచెం సేపు ఏడుస్తారే తప్ప మనతో శత్రుత్వం ఏర్పర్చుకోరు. అందుకే ముద్దొస్తారు.**

కానీ వయసు పెరిగేకొద్దీ వారికి స్వంత భావాలు ఏర్పడతాయి. వాదించటం మొదలు పెడతారు. ఆజ్ఞల్ని తిరస్కరించటం ప్రారంభిస్తారు. రహస్యాలు దాస్తారు. వ్యక్తిత్వం మారేకొద్దీ పాత పరిచయాలు పలచనయి కొత్తవారితో పరిచయం పెరుగుతుంది. ఇంట్లోవారికన్నా బయటివారు దగ్గరవటం మొదలవుతుంది.

**పిల్లలు పెద్దలకి దూరమై స్నేహితులకి దగ్గరవటానికి కారణం: స్నేహితులు నచ్చితే వింటారు, నచ్చకపోతే వాదించుకుంటారు..! తల్లిదండ్రులు వినరు, నచ్చకపోతే తమ అధికారం ఉపయోగించి వాదన ఆపుచేస్తారు.**

తన అభిప్రాయాల్నే బలంగా నమ్ముతూ, తన సిద్ధాంతాలని విడవక పోవటాన్ని ఇండివిడ్యువాలిటి అంటారు. ఇండివిడ్యువాలిటి పెరిగేకొద్దీ ఆలోచనల్లో వచ్చే మార్పే స్నేహితులు/ ప్రేమికులు/ దంపతులు విడిపోవటానికి కారణం. ఈ మనస్తత్వం ఒక్కోసారి పాజిటివ్ ఫలితాన్ని, కొన్నిసార్లు నెగెటివ్ ఫలితాన్ని ఇస్తుంది.

Individuality కి వ్యతిరేక పదం Duality. అంటే రెండు భావాలతో (డబుల్ స్టాండర్డ్స్ తో) సర్దుకుపోవటం. భర్తని మనసులో విపరీతంగా అసహ్యించుకొంటూ పుట్టింటివారి దగ్గర గొప్పగా పొగడటం; తన తరఫు వారిని ఒకలా, భార్య తరఫు వారిని ఒకలా చూడటం, ఇటువంటి మనస్తత్వానికి ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. డబుల్ స్టాండర్డ్స్ ఉన్నవారితో స్నేహమూ, బంధమూ, దాంపత్యమూ చాలా కష్టం.

ఇండివిడ్యువలిస్టులు రెండు రకాలు: మొదటి రకం వ్యక్తులు తమ స్వంత విషయాల్లో ఇతరుల జోక్యాన్ని (వారెంత సన్నిహితులైనా సరే) సహించరు. "...నీ నిర్ణయాల్లో నేను వేలు పెట్టను. నా విషయాల్లో నువ్వు జోక్యం చేసుకోవద్దు" అనే ఫిలాసఫీ వీరిది. వీరితో సమస్య లేదు. 'ఎవరి పరిధులు (ప్రైవేట్ సర్కిల్స్) వారివి' అనే వీరి సిద్ధాంతం అర్థం చేసుకోవాలంతే..! మొదట్లో కష్టమనిపించినా, అర్థం చేసుకోగలిగితే ఆదినిష్ఠూరాలు, బాలారిష్టాలు అధిగమించి, వీరితో సహచర్యం సజావుగా సాగిపోతుంది.

రెండో రకం వారితోనే కష్టం. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళనే మూర్ఖత్వం వీరిది. 'రాముడిది ఒకే బాణం. నాది ఒకే మాట' అంటూ ఉంటారు. **ఇండివిడ్యువాలిటి గురించీ, ఆత్మాభిమానం గురించీ ఎక్కువగా మాట్లాడే ఈ రకం మనుష్యులు, అవే లక్షణాలు ఎదుటి వాళ్ళలో ఉంటే భరించలేరు.** వీరితో సహచర్యం చాలా కష్టం.

ఒకేలా కనపడినా, బలమైన వ్యక్తిత్వానికీ, మూర్ఖత్వానికీ తేడా ఉంది.

| మూర్ఖులు | వ్యక్తిత్వమున్నవారు |
|---|---|
| 1. మంచి సలహా చెప్పినా వినరు. తమ మాట చెల్లటమే నాయకత్వ లక్షణం అనుకుంటారు. | తార్కికంగా ఆలోచించి అభిప్రాయాలు (ఎంత బలమైనవైనా సరే) మార్చుకుంటారు. |
| 2. ఎదుటివారిని హర్ట్ చేస్తున్నా, మనసులో మాట పైకి చెప్పెయ్యటం గొప్పతనంగా భావిస్తారు. | దాని వల్ల వచ్చే నష్టం గురించి ఆలోచిస్తారు. |
| 3. తాము చెప్పిందే ఎదుటివారు ఫాలో అవ్వాలని నిర్దేశిస్తారు. | తమకి నష్టం రానంతకాలం, కాంప్రమైజ్ అవుతారు. |
| 4. ఎదుటివారి తెలివి మీద అసలు నమ్మకం ఉండదు. | అవసరమైన చోట ఎదుటివారి సలహా తీసుకుంటారు. |
| 5. లౌక్యం లేకపోవటమే నిజాయితీగా భావిస్తారు. | 'లౌక్యం' బంధాన్ని కాపాడుతుందని నమ్ముతారు. |

భర్తకి ఏడుకొండలవాడంటే భక్తి అనుకుందాం. భార్యకి అలాంటి నమ్మకాలు లేవు. పైగా మోకాళ్ళ నొప్పులు. పిల్లలు బలహీనంగా ఉన్నారు. అయినా సరే మూర్ఖుడు తనతో పాటూ అందర్నీ కొండ ఎక్కిస్తాడు. భర్తకి విగ్రహారాధన అంటే నమ్మకం లేదు. భార్యకి దేవుడంటే నమ్మకం. వ్యక్తిత్వం ఉన్నవాడు ఆమెని పంపుతాడు. లేదా ఆమె కోసం తన నమ్మకాన్ని పక్కన పెట్టి తాను కూడా వెళతాడు. మూర్ఖుడు వద్దని శాసిస్తాడు. అదీ తేడా.

చిన్నప్పుడు తాను నేర్చుకోలేకపోయింది కాబట్టి, కూతురికి ఇష్టం లేకపోయినా నాట్యం నేర్పించే తల్లి; లెక్కలు రాని కొడుకుని ఐ.ఐ.టి అడ్వాన్స్‌డ్ కోర్స్‌లో చేర్పించే తండ్రీ కూడా ఈ కోవలోకే వస్తారు.

> **"కొత్త దంపతులు రాత్రి రెండు-మూడు మధ్య కలిస్తే, తొలి సంతానం గొప్పగా పుడతారని' ఒక సిద్ధాంతి మా ఆయనకి చెప్పిందట. అలారం పెట్టి లేపుతున్నాడు. సంతానం మాటేమో గానీ, అర్ధరాత్రి లేవలేక విరక్తి కలుగుతోంది..." అని కొత్తగా పెళ్ళయిన ఒక అమ్మాయి వాపోయింది. ఈ సిద్ధాంతీమణి గతంలో ఒక వార పత్రికకు జాతక ఫలాలు వ్రాసేది.**

ప్రపంచ చరిత్రలో ఆయిల్ పుల్లింగ్ కన్నా గొప్పదైన మూర్ఖ తార్కాణం మరొకటి లేదని ఇన్నాళ్ళూ అనుకునేవాణ్ణి. వినే బక్రాలుంటే చెప్పే చోక్రాలకి అంతుండదని ఆమె మొగుడి గురించి విన్నాక తెలిసింది.



*"ఎంత చదువు చదివి యెన్నిటి విన్నను హీనుడవగుణంబు మానలేడు"* అంటూ 600 సంవత్సరాల క్రితమే హేతువాది వేమన ఇలాంటి వారి ఛాందస భావాలపై ఆటవెలదిని ఈటెగా విసిరి, వారి 'మూర్ఖపద్ధతి'ని చీల్చి చెండాడాడు.

గర్విష్టులతో, సాడిస్టులతో కన్నా, మూర్ఖులతో సంసారం చేయటానికి గొప్ప సహనం ఉండాలి. వారి తెలివిని(?) భరించే శక్తీ కావాలి. తాము చెప్పిందే వేదమన్న ఈ రకం మూర్ఖులు ఎక్కడ లేని జ్ఞానాన్నీ తమకి ఆపాదించుకుంటారు. తమకున్న అధికారం, హెచ్చయిన గొంతు, మాట దురుసుతనం, శారీరక బలం, సంఘంలో పేరు మొదలైన అర్హత(!)ల వల్ల ఇంట్లోవారిని డామినేట్ చేస్తూంటారు.

తన జీతమెంతో కూడా చెప్పకుండా కొంత భార్య మొహాన కొట్టి, 'ఛస్తావో బ్రతుకుతావో నీ ఇష్టం. నెలాఖరి వరకూ మళ్ళీ నయాపైసా అడిగితే వళ్ళు చీరేస్తాను' అనే భర్తలు కూడా ఈ కోవలోకే చేరుతారు.

వీరి సహచర్యంలో ఇల్లంతా శ్మశాన నిశ్శబ్దం తొంగి చూస్తూ ఉంటుంది. ఇంట్లో ఇద్దరూ విధిలేక కలిసి ఉన్నట్టూ ఉంటారు.

ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవటం వల్లనో, పిల్లల కోసమో, సమాజానికి వెరచో సర్దుకుపోయే స్త్రీలు... వీరితో సంసారం చేయలేక, మనసులో బాధని బయటకి వ్యక్తీకరించలేక, తమ గృహంతర్భాగ గాఢాగాఢ్యగుహల్లో నిర్లిప్తంగా ముణగదీసుకు పడుకుంటారు. అసంతృప్తికి  చిరునవ్వు ముసుగేసి తిరిగే ఎందరు దంపతులు మనకి కొత్త కాదు?

> **చాలా సందర్భాలలో భర్త డామినేషన్ని, భార్య చేతగాని విధేయతనీ (లేదా భార్య గయ్యాళీతనాన్నీ, భర్త నిశ్శబ్దాన్నీ) చూసి, అన్యోన్యతగా భ్రమపడుతూ 'ఆహా! ఎంత గొప్ప దంపతులు' అనుకుంటాం. <u>భార్యాభర్తల మధ్య వుండాల్సింది విధేయత కాదు. ప్రేమ.</u>**

స్నేహించిన/ప్రేమించిన కొత్తలో అందరూ మంచి లక్షణాలనే చూపిస్తారు. ఎదుటి వ్యక్తిది బలమైన వ్యక్తిత్వమో, లేక మొండితనమో (రెండూ ఒకేలా ఉంటాయి కాబట్టి) తెలుసుకోవటం కష్టం. ప్రేమలూ, స్నేహాలూ, ఫెయిలయ్యేది అక్కడే. అలాంటి అవగాహన కోసం ఏమి చెయ్యాలో చెప్పే ప్రయత్నం ఈ పుస్తకంలో జరిగింది.

**లౌక్యం:**

గిరిజా కల్యాణ యక్షగానంలో పర్వతరాజ పుత్రి పార్వతి, శివుడు లభించక ఆత్మహత్యకు పాల్పడబోతూంటే, "తగదిది తగదిది ధరణీధర వర సుకుమారీ... అండగా మదనుడుండగా, మన విరి శరముల పదనుండగా... కోరిన వాడెవడైనా, ఎంతటి ఘనుడైనా కోలనేయనా, సరసను కూలనేయనా... కనుగొనల ననమొనల గాసి చేసి.. నీ దాసు చేయనా" అంటాడు సూత్రధారుడు. అదీ లౌక్యం (డిప్లమసి).

దురదృష్టవశాత్తూ 'లౌక్యం' అన్న పదాన్ని మనం ఎక్కువ నెగెటివ్ సెన్స్‌లోనే వాడతాం. ఇండివిడ్యువాలిటీ, మొండితనం, లౌక్యం, డబుల్ స్టాండర్డ్ అన్నీ వేరు వేరు. కన్‌ఫ్యూజ్ అవ్వొద్దు. <u>అబద్ధం చెప్పక పోవడానికీ, నిజం చెప్పకుండా ఉండడానికీ</u> ఉన్న భేదం లాంటిదే లౌక్యం. విదేశాల్లో తమ దేశ ప్రతినిధులైన రాయబారులకి (డిప్లమాట్స్‌కి) ఇప్పటికీ చాలా ప్రాముఖ్యత ఉన్నది.

*ప్రేమంటే అవతలి వ్యక్తిపై నిన్నటికన్నా ఈరోజు ఇంకొంచెం ఇష్టం పెరగటం, రేపటికి అది మరింత పెరుగుతుందన్న నమ్మకం ఉండడం.* **–డేగ రెక్కల చప్పుడు**

లౌక్యానికి ప్రతీక శ్రీకృష్ణుడు..! రాయబారమూ చేసాడు. యుద్ధ సారథ్యమూ వహించాడు.

లౌక్యులకి చుట్టూ ఉన్నవారి ఇష్టాయిష్టాలూ, బలహీనతలూ క్షుణ్ణంగా అవగతమై ఉంటాయి. “పొగడాల్సిన చోట అది పొగడ్త అని అనుమానం రాకుండా పొగడటం, తెగడాల్సిన చోట కంట్రోల్‌లో ఉండటం” అనే గొప్ప కళ వీరి స్వంతం.

కన్యాశుల్కం నాటకంలో “అది మోసం కాదు. నా లౌక్య ప్రజ్ఞ” అంటాడు రామప్ప పంతులు. “ఔరా! తాము చేస్తే లౌక్యమూ, మరొకరు చేస్తే మోసమూనా?” అని ఆశ్చర్యపోతుంది మధురవాణి. ‘నమ్మిన చోట చేస్తే మోసమూ, నమ్మని చోట చేస్తే లౌక్యము’ అనే నానుడిని ఎంతో గొప్పగా చెప్పాడు గురజాడ అప్పారావు మాస్టారు..! ఏ లోకాన ఉన్నాడో మహానుభావుడు.

లౌక్యమంటే మునగ చెట్టు ఎక్కించటం కాదు. అది భట్రాజుల పని. ఎదుటి వాళ్ళని మోసం చేయకుండా, నష్ట పరచకుండా మనక్కావాల్సింది సాధించుకోవటం లౌక్యం. లౌక్యంగా మాట్లాడటం కూడా ఒక కళ. ఇందులో నిందా స్తుతి, అంతర్లీన పొగడ్త ఉంటాయి. ఇటువంటి సంభాషణని అమ్మాయిలు ఎంతో ఇష్టపడతారు.

**స్నేహమైనా, ప్రేమైనా, దాంపత్యములోనైనా అవతలివారికి అపకారములేని సంతోషమిచ్చే లౌక్యము సదా ఆచరణీయము..! అభిలషణీయము..!**

“నేను అందంగా ఉంటానా?” అడిగింది ఒక అమ్మాయి. ఉండవన్నాడు అబ్బాయి. పైగా నవ్వాడు. అమ్మాయికి కోపం వచ్చింది. “నేను దూరమైతే ఒక్క కన్నీటి చుక్క కూడా రాల్చవా?” అంది రోషంగా. రాల్చనన్నాడు అబ్బాయి. “అయితే గుడ్ బై...” అంటూ ఆ అమ్మాయి లేచి విసవిసా వెళ్ళిపోబోయింది.

అతడామె చేయి పట్టుకొని ఆపి “నువ్వు అందంగా కాదు. అద్భుతంగా ఉంటావు. నువ్వు నా నుంచి దూరమైతే నేను ఏడవను. ఎందుకంటే అప్పటికే నేను మరణిస్తాను కాబట్టి” అన్నాడు. మనసుకు వయసొచ్చి, అమ్మాయి కనురెప్ప పావురం రెక్కలా టపటపా కొట్టుకుంది.

**వివాహాలూ-విడిపోవటాలు:**

సంసారంలో అభిప్రాయభేదాలు తప్పవు. “ఎక్కడ కాంప్రమైజ్ కావాలి? ఎవరు సర్దుకుపోవాలి? ఏ పరిస్థితుల్లో కావాలి?” అన్నది సమస్య. “బాధపడుతూ కలిసుండాలా? విడిపోయి సుఖంగా ఉండాలా?” అన్నది ఇంకా పెద్ద సమస్య. దాంపత్యం చేదుగా మారటానికి పెద్దగా కారణాలవసరం లేదు. ‘సర్దుకుపోలేక పోవటం’ అన్న ఒక్క కారణం చాలు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Prema+Oka+Kala**

* * *